జువైనల్ కోర్టు ప్రారంభం

- హాజరైన ప్రధాన న్యాయమూర్తి శ్యామ్ శ్రీ

జువైనల్ కోర్టును ప్రారంభిస్తున్న జడ్జి శ్యామ్ శ్రీ

సూర్యాపేటలీగల్, ఏప్రిల్ 8 : జిల్లా కేంద్రంలో మంగళవారం జువైనల్ కోర్టు ప్రారంభమైంది. బాలలపై నేరాలను విచారణ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం 2015లో జువైనల్ జస్టిస్ చట్టం తీసుకొచ్చింది. చట్టం ప్రకారం ప్రతి జిల్లా కేంద్రంలో ఒక బోర్డు ఏర్పాటు చేసి బాలలపై నేరారోపణలు విచారణ చేస్తారు. ఈ ప్రత్యేక న్యాయస్థానంలో ప్రథమశ్రేణి న్యాయమూర్తితో పాటు ఇద్దరు సభ్యులుంటారు. ఇద్దరిలో ఒకరు మహిళ ఉండాలని చట్టం చెబుతుంది. 2016లో జిల్లాగా సూర్యాపేట మార్పు చెందినా జువైనల్ బోర్డు ఏర్పాటు కాలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బాల నేరస్తుల విచారణ జరిగేది. కానీ చట్ట ప్రకారం ప్రతి జిల్లాలో ఏ జిల్లా పరిధిలో జరిగేవి ఆ జిల్లాలోనే జరగాలి. ఆ క్రమంలో సూర్యాపేట జిల్లాలో బాల నేరస్తుల విచారణ న్యాయస్థానం ఏర్పాటు చేశారు. ఇప్పటి నుంచి ప్రతి మంగళవారం జమ్మిగడ్డలో ప్రారంభించిన బాల నేరస్తుల విచారణ న్యాయస్థానంలో కేసుల విచారణ జరుగుతుంది. ఈ కోర్టును మంగళవారం సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎం.శ్యామ్ శ్రీ ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పర్విన్ కౌసర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రజిత, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ఉపాధ్యక్షుడు జి.మధు, కార్యదర్శి ఎస్.రాజుతో పాటు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ సుభానికి సమ్మె నోటీస్ ఇస్తున్న సీఐటీయూ నాయకులు

మేళ్లచెర్వు, ఏప్రిల్ 8 : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సూపరిండెంట్ సుభానికి సమ్మె నోటీస్ ఇచ్చారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 19 నుంచి రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు దిగుతామని నోటీస్‌లో పేర్కొన్నారు. కార్యక్రమంలో అశోక్, ఆదినారాయణ, శంకర్, మోష, వెంకటేశ్వర్లు, రామకోటి పాల్గొన్నారు.

మఠంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, యూనియన్ నాయకులు, కార్మికులు భూక్య సైదానాయక్, ఇట్టిమల్ల రవి, మైసయ్య, గురువారెడ్డి, దైవాదీనం, రాములమ్మ, సంతోషం, కోట నాయక్, బాల శౌరి, రహీమ్, వినోద్, మట్టయ్య, నర్సింహారెడ్డి ఉన్నారు.

గ్యాస్ ధర పెంపునకు వ్యతిరేకంగా నిరసన

కోదాడ : నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 8 : వంట గ్యాస్ ధర రూ.50 పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. పార్టీ పట్టణ నాయకుడు ముత్యాలు మాట్లాడుతూ కేంద్రం గ్యాస్ ధర రూ.50 పెంచడంతో ఉజ్వల సిలిండర్ ధర్ రూ.503 నుంచి 553కు, సాధారణ సిలిండర్ ధర రూ.853కు చేరిందన్నారు. దీనివల్ల పేదలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. నిరసనలో దాసరి శ్రీనివాస్, కలకొండ గురువయ్య, ఒట్టె యాదగిరి, గోవింద కృష్ణ, విజయ్, జి.శ్రీను, సైద, జాని, నాగయ్య, బాబు, పాష పాల్గొన్నారు.

గరిడేపల్లి : పెంచిన గ్యాస్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

తుంగతుర్తి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు భారీ రాయితీలను అందిస్తూ, సంపన్నులకు మద్దతుగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం : శివకుమార్

సూర్యాపేట : తెలంగాణ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 8 : దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు మారసాని చంద్రకళ, పీఓడబ్ల్యూ ఉపాధ్యక్షుడు సంతోషి, సహాయ కార్యదర్శి జయమ్మ, పార్టీ నాయకులు ఉన్నారు.

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వి.కోటేశ్వర్‌రావు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, ఇప్టా జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి : శ్రీకాంత్ వర్మ

రాష్ట్ర సభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 8 : ఈ నెల 25, 26, 27 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్‌వర్మ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 600 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ చేసిన పోరాటాలు, ఉద్యమాలను సమీక్ష చేసుకొని భవిష్యత్ కార్యాచరణను ఈ సభల్లో రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయన్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, తన్వేశ్, జశ్వంత్, దీపక్, శివ, రీనా, మమత, సౌజన్య, పాల్గొన్నారు.

రైతులకు తక్కువ ధర ఇస్తున్న మిల్లర్లు : సీపీఎం

రాష్ట్ర సభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గరిడేపల్లి, ఏప్రిల్ 8 : ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటకు మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి తేమశాతం సాకుతో రైతులకు తక్కువ ధర ఇస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ ఆరోపించారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో వడ్ల రాశులను ఆయన మంగళవారం పరిశీలించి మాట్లాడారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మునగాల : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మునగాల, ఏప్రిల్ 8 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామ శివారులో గల వేంకటేశ్వర స్వామి ఆలయం పక్కన మునగాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 286 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందులో దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు 212, సన్న రకం కొనుగోలు కేంద్రాలు 74 వీటిలో ఐకేపీ ద్వారా 137, పీఏసీఎస్ 127, మెప్మా 12, ఎఫ్‌పీఓ 10 మొత్తం 286 ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది జరిగినా చర్యల తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులు సరిపడా అందుబాలో ఉండే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, ఓరుగంటి రవి, శ్రీనివాస్, మట్టారెడ్డి, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, బసవయ్య పాల్గొన్నారు.

సహకార సొసైటీల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని : కలెక్టర్

సూర్యాపేట : జిల్లాలో సహకార సొసైటీల బలోపేతానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కోపరేటివ్ అభివృద్ధి కమిటీ, జాయింట్ వర్కింగ్ కమిటీతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

నేరేడుచర్ల : పట్టణ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం దివ్యాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఏఓ జావిద్, ఏపీఓ శేఖర్, పీఏసీఎస్ సీఈఓ శ్రీను పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని ఇమాంపేట, కేసారం, తాళ్లకాంపాడ్, కాసరబాద, టేకుమట్ల, ఎండ్లపల్లి, రామారం, సాలిపేటతో పాటు పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఏంపీఎం వెంకన్న, సీసీ సైదులు, సునిత పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల పరిధిలోని వెలిశాల, మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. అదే విధంగా మండల పరిధిలోని కోక్యానాయక్ తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతగిరి, : మండల కేంద్రంతో పాటు మండలంలోని శాంతినగర్, కొత్తగోల్‌తండా, అమీనాబాద్, త్రిపురవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసీల్దార్ హిమబిందు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేమ లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని, నాణ్యమైన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర దక్కుతుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, కొండపల్లి వాసు, కృష్ణయ్య, డేగ కొండయ్య, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో సర్వారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ బండ కవిత, పీఐసీ చైర్మన్ జె.కమల ప్రారంభించారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ మంగా రాథోడ్ ప్రారంభించారు.

పీఏసీఎస్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

కోదాడ రూరల్ : మండల పరిధిలోని నల్లబండ గూడెంలో గల చిమిర్యాల పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ రసీదు పుస్తకాలు, మ్యాచర్ మిషన్, గన్నీ బ్యాగులు లేకపోవడాన్ని గమనించి స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి రోజులు గడుస్తున్నా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా అధికారులు సామగ్రి ఇవ్వలేదని సీఈఓ జయకృష్ణ కలెక్టర్‌కు సమాధానం చెప్పడంతో వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారి, వ్యవసాయ పరపతి సంఘం అధికారులను ఫోన్‌లో వివరణ అడిగారు. తక్షణమే సామగ్రి పంపుతామని జిల్లా అధికారులు చెప్పారు. సీఈఓ జయకృష్ణను 'నా కారులో వస్తావా ట్రాకీఫీట్స్ తెచ్చుకుందువు' అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపటి లోగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని ఆదేశించారు. వీరి వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ వాజిద్ అలీ, పీఏసీఎస్ చైర్మన్లు కొత్త రఘుపతిరావు, శ్రీనివాస్ రెడ్డి, రైతులు ఉన్నారు.

సూర్యాపేటలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 8 : పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కారణంతో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పట్టణ 1 ఏఈ ఆర్.సురేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజారాం కళాశాల, డిమార్ట్ వెనుక, చర్చి కంపౌండ్, రాఘవ ప్లాజా, 60ఫీట్ల రోడ్డు, ఎల్ఐసీ వెనుక, ఈద్గారోడ్డు, ఏపూరు బస్తాండ్, మార్గదర్శి కిరాణం, జమ్మిగడ్డ, హౌజింగ్‌బోర్డు కాలనీ, రాజీవ్‌నగర్, రాజీవ్‌నగర్ బతుకమ్మ సెంటర్, తాసీల్దార్ ఆఫీస్ రోడ్డు, పీఎస్ఆర్ సెంటర్, కొత్తగూడెం బజార్, నల్లాలబావి వెనుక సందు, బృందావన్ బార్ ప్రాంతం, అలంకార్ రోడ్డు, బొడ్రాయిబజార్, గోపాలపురం, తులసమ్మ హోటల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

మాలీపురం వాసికి డాక్టరేట్

వెంకటేశ్వర్లు

తిరుమలగిరి, ఏప్రిల్ 8 : మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన పోతరాజు వెంకటేశ్వర్లు ఓయూ నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆయన మంగళవారం విలేకరులకు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మాదిగల పాత్ర అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఆయనకు ఈ డాక్టరేట్ అందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు సహకరించిన ప్రొఫెసర్లకు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నేరేడుచర్ల, ఏప్రిల్ 8 : మండలంలోని దిర్శించర్ల గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.3,08,500 గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేశ్ రెడ్డి నాయకులున్నారు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : విజయలక్ష్మి

నేరేడుచర్ల, ఏప్రిల్ 8 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వాసవీ క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ మాసోత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పలువురు మహిళలను సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పీఆర్ఓ గరిణె అరుణకుమారి, ఇన్‌చార్జిలు వీరవల్లి శ్రీలత, గెల్లి లక్ష్మి ప్రసన్న, కందిబండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణశ్రీ జ్యోతి ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మేళ్లచెర్వు, ఏప్రిల్ 8 : మండల కేంద్ర ప్రధాన రహదారిలోని చెక్‌పోస్ట్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ మంగళవారం ప్రారంభించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫరీద్, నాయకులు భాస్కర్‌రెడ్డి, గోవిందరెడ్డి, రామకృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం : ఎమ్మెల్యే పద్మావతి

మండల పరిధిలోని జెర్రిపోతుల గూడెంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

చిలుకూరు, ఏప్రిల్ 8 : రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ వరం అని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేషన్ దుకాణాల్లో మంగళవారం ఆమె సన్నబియ్యం పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు పాల్గొన్నారు.

కోదాడ : పట్టణ ప్రాంతీయ వైద్యశాలను ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి మంగళవారం సందర్శించారు.

యువత సమాజ సేవలో ముందుండాలి

- బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎస్‌కే నయీం

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్‌కే నయీం

కోదాడ రూరల్, ఏప్రిల్ 8 : యువత తాము ఎంచుకున్న క్రీడల్లో రాణిస్తూ, సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్‌కే నయీం అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా పట్టణ పరిధిలోని తమ్మర సుందరయ్య కాలనీలో మదర్ థెరిసా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు మంగళవారం ఆయన బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ప్రథమ బహుమతి మదీనాయూత్ టీమ్, ద్వితీయ బహుమతి మదర్ థెరీసా యూత్, తృతీయ సాలర్జంగ్‌పేట, చతుర్థ బహుమతి మురళీ యూత్ సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

తిరుమలగిరి : బడి బాటలో ఉపాధ్యాయులు

తిరుమలగిరి, ఏప్రిల్ 8 : ప్రభుత్వ పాఠశాలల్లో పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని ప్రిన్స్‌పాల్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ డ్రైవింగ్ నేరం : ఎస్ఐ సాయిరాం

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 8 : ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయొద్దని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. పట్టణంలోని జమ్మిగడ్డ క్రాస్‌రోడ్డులో మంగళవారం వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి మాట్లాడారు. వాహనాల రద్దీ రోజు రోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. జాతీయ రహదారిపై రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున రాంగ్ రూట్‌లో ప్రయాణం చేయొద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా, జైలు శిక్ష తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి : సీపీఐ

నేరేడుచర్ల, ఏప్రిల్ 8 : బీజేపీ పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఐ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య అన్నారు. అఖిల భారత నిరసన దినంలో భాగంగా మంగళవారం నేరేడుచర్లలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకుడు వాసక కరుణాకర్, అంబటి భిక్షం, చందనబోయిన లక్ష్మి, మరియమ్మ ఉన్నారు.

గర్భిణులకు పోషకాహారంపై అవగాహన

నేరేడుచర్ల/హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 8 : హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని మల్లన్ననగర్‌లో గల 4వ అంగన్‌వాడీ కేంద్రం, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం రోడ్డులో గల ఆంగన్‌వాడీ -6లో మంగళవారం పోషణపక్షం వారోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. నేరేడుచర్లలో అంగన్‌వాడీ టీచర్ సరిత, వార్డు ఆఫీసర్ గోపీనాథ్, ఆయా పద్మ, ఆశ వర్కర్ యశోద, ఆర్పీ నాగలక్ష్మి, గర్భిణీ స్త్రీలు ఉన్నారు.


సూర్యాపేట టౌన్ : గోపగాని కృష్ణ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

పలు కుటుంబాలకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

నాగారం, ఏప్రిల్ 8 : మండల కేంద్రానికి చెందిన చీమల నర్సయ్య అనారోగ్యంతో మరణించడంతో ఆయన మృతదేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పోతుగంటి ముత్తయ్య కుమారుడు సురేశ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15వేల ఆర్థికసాయం చేశారు. పోతుగంటి సైదులు కుమారుడు ఉదయ్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, మాజీ ఎంపీపీ కూరం మణీవెంకన్న, సీనియర్ నాయకులు దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, చిప్పలపల్లి చిరంజీవి, ఎలుక సైదులు, అనంతుల సత్తయ్య, కన్నెబోయిన భద్రయ్య, కత్తుల వెంకన్న, అంజయ్య, కన్నెబోయిన మహేశ్, దేవరకొండ మురళి పాల్గొన్నారు.

చంద్రూనాయక్‌కు నివాళి

ఆత్మకూర్.ఎస్ : మండల కేంద్రంలో మంగళవారం గుండెపోటుతో మృతి చెందిన రమావత్ చంద్రూనాయక్ మృత దేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, మండల నాయకులు మడ్డి వెంకన్నగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం ఉన్నారు.

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఉషోదయ పాఠశాల అధినేత గోపగాని కృష్ణ మంగళవారం మృతి చెందగా మా